సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డిఆర్ఓ కె.హేమలత, ఎస్డిసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణిలతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన అర్జీదారులు నుంచి వినతులను స్వీకరించిన కలెక్టర్, ప్రతి సమస్యను సావదానంగా విని, సమస్యకు తగిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులు ఎప్పటికపుడు అర్జీలను గమనించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా అర్జీలు పెండింగ్ ఉండబోవని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన,పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖాధికారులు కె.రాబర్ట్ పాల్,వై.క్రాంతి కుమార్,టి.కొండలరావు,ఎస్.భాస్కరరావు, ఐసీడిఎస్, డ్వామా పీడీలు టి.కనక దుర్గ, కె.రామచంద్ర రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, సీపీఓ ఎస్.ఎస్.ఆర్.కె. పట్నాయక్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని సీతానగరం మండలం బూర్జ గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.పేదల సేవలో భాగంగా ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను సోమవారం పంపిణీ చేశారు.గ్రామంలో స్వయంగా ఇంటింటికీ వెళ్లి బడుగు,బలహీన వర్గాలకు చెందిన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు కలెక్టర్ పింఛన్లు అందించారు. పింఛను పంపిణీ కేవలం సంక్షేమం మాత్రమే కాదని, ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం ప్రజల స్పందనను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించి వారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సంగతిని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎం.సుధారాణి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంక్షేమ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతను పూర్తిగా నివారించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : జిల్లాలో రక్తహీనత సమస్య ఉందని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను తీసుకోవడం ద్వారా దానిని పూర్తిగా నివారించవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మహిళలకు పిలుపునిచ్చారు. అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత నివారణ కొరకు మహిళలకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డీఆర్ఓ కె.హేమలత, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ మహిళా సిబ్బందికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిమియా ముక్త్ భారత్ లో భాగంగా 20 ఏళ్ల నుంచి 49 ఏళ్ల లోపు వయసు గల మహిళలందరూ (గర్భిణీలు మినహా) వారానికి ఒక మాత్రను విధిగా తీసుకోవాలని అన్నారు. తద్వారా రక్తహీనత సమస్య ఉండబోదని, రక్తహీనత నివారణ ముందస్తు చర్యల్లో భాగమని అన్నారు. ముందుగా కలెక్టర్ కార్యాలయంలోని మహిళలతో ప్రారంభించడం జరిగిందని, మంగళ వారం నుంచి జిల్లాలోని నిర్ణీత వయసు గల ప్రతి మహిళకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మాత్రలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో అనిమియా సమస్య ఎక్కువగా ఉన్నందున, వీటిని తప్పక తీసుకొని నివారణకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.టి.జగన్మోహన్ రావు, ఐసీడీఎస్ పథక సంచాలకులు టి.కనకదుర్గ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్. కృష్ణవేణి, డీఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

భవన నిర్మాణ కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: భవన కార్మికుల సమస్యలను పరిష్కారం చేసి, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ డిటి కు సోమవారం వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోపోతే ఈనెల 8వ తేదీన జిల్లా సదస్సులో కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆందోళనలో కార్మికుల అధ్యక్షులు రాంబాబు, దుర్గారావుతో పాటు సిఐటియు జిల్లా కోశాధికారి వెంకటరమణ ఉన్నారు.

అర్హత ఉంటే అధైర్యం వద్దు

పెన్షన్ల పంపిణీలో ఏఎంసి చైర్మన్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : దివ్యాంగుల పెన్షన్ విషయంలో అర్హత కలిగి ఉండి డాక్టర్ సర్టిఫికెట్ లో పూర్తిస్థాయి అంగవైకల్యం ఉన్నట్లు పత్రాలు ఉంటే అటువంటి వారు అధైర్య పడద్దని రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని ఏఎంసీ చైర్మన్ గొట్టాపు గౌరీ అన్నారు. మండలంలోని నర్సిపురం గ్రామంలో సోమవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనేకమందికి వికలాంగు పెన్షన్లు తొలగించడంతో కొందరు బాధితులు ఆ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకువెళ్లగా అర్హత కలిగి ఉంటే పెన్షన్లు పునరుద్ధరిస్తారని అంగవైకల్యం లేకుండా నకిలీ సర్టిఫికెట్లతో పెన్షన్ పొందుతున్న వారిపై చర్యలు తప్పమన్నారు. పూర్తిస్థాయి అంగవైకల్యంతో ఉన్నవారు ఏ విషయంలో కూడా అధైర్య పడవద్దు అని, ఒక్క నెల ఆలస్యమైన వారికి సక్రమంగా వికలాంగు పెన్షన్ వస్తుందని భరోసా ఇచ్చారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో నకిలీ అంగవైకల్యా పత్రాలతో అనేకమంది పెన్షన్లు పొందారని అటువంటి వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సూచించారు. అనంతరం గ్రామంలో గల అనేక వీధుల్లో ఉన్న అర్హులకు వికలా ంగులందు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు ఎంపీటీసీ గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు గొట్టాపు రవణ పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌కు తప్పనిసరిగా అధికారులు హాజరవ్వాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. మొత్తం 55 మంది వినతి పత్రాలను సమర్పించారు. ఆదివాసీలకు సంబంధించిన సమస్యలకు వినతలు సకాలంలో పరిష్కరించాలని పివో తెలిపారు. ఐటీడీఏ గ్రీవెన్స్ అధికారులంతా తప్పనిసరిగా హాజరవ్వాలని లేని యెడల మెమోలు జారీ చేయడం జరిగిందని పి వో తెలిపారు. ఓంద్రుజోల జిపిఎస్ పాఠశాల చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని సురేష్ వినతి పత్రం సమర్పించారు. జరడుగూడ గ్రామానికి చెందిన ఆ రిక చిన్నారావు త్రాగునీటి బోర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.పాలిష్ కోట గ్రామానికి చెందిన బిడ్డిక బెన్నయ్య తమ ఇద్దరి పిల్లలకు తల్లికి వందనం నగదు జమ కాలేదని వినతిపత్రం సమర్పించారు. జన్నిగూడ గ్రామానికి చెందిన సవర బెనర్జీరావు తమ గ్రామ పాఠశాలకు భాషా వాలంటీర్ ను నియమించాలని వినతిపత్రం సమర్పించారు. వజ్జాయిగూడ గ్రామానికి చెందిన సవర జమ్మడు కొండచీపురు, పసుపు, జీడి, చింతపండు మొదలగు ఉత్పత్తులను వ్యాపారం చేసుకొనుటకు అనుమతి మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గొట్ట మంగళాపురం గ్రామానికి చెందిన చంద్రశేఖరరావు నాగవల్లి నది వంతెన వద్ద ఇసుక త్రవ్వకాలను ఆపివేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపివో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహన్రావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, వెలుగు ఏపిడి సన్యాసిరావు, డిప్యూటీ డీయంహెచ్ వో విజయ పార్వతి, పీహెచ్ఓ గణేష్, ఏఎంవో కోటిబాబు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలుచేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

విశాలాంధ్ర-పాలకొండ : సూపర్ సిక్స్ అమలు చేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని స్థానిక శాసనసభ్యుడు నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు సోమవారం స్థానిక శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన స్త్రీ-శక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే జయకృష్ణ పాల్గొని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టారని ప్రతి మహిళ ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా పనిచేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అన్నారు అనంతరము చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం మహిళలతో కలిసి చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోయక సంధ్యారాణి,టిడిపి నాయకులు కర్నేనఅప్పలనాయుడు పట్టణ పార్టీ అధ్యక్షుడు గంట సంతోష్ కుమార్,తో పటు జనసేన పార్టీ నాయకులుకార్యకర్తలు భారీ సంఖ్యలో మహిళా మణులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థిని శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోండి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : పాఠశాల కళాశాల విద్యార్థినిలు వారికి అందుబాటులో ఉన్న సెల్ ఫోన్‌లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ఏఎస్ఐ లంక శ్రీనివాసరావు విద్యార్థినులకు కోరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పెదమేరంగి కూడలి వద్ద ప్రైవేట్ పాఠశాలలో యుటీజీ సైబర్ క్రైమ్ పోక్సో యాక్ట్ తదితర చట్టాలపై అవగాహన కల్పించారు ప్రతి విద్యార్థిని శక్తి యాప్లో రిజిస్టర్ అయ్యి అందులో ఉండే 11 ఫ్యూచర్స్ గురించి వివరిస్తూ ఏసమస్య వచ్చినా ఈ శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112 గాని వాట్సాప్ నెంబర్ 7993485111కి ఫోన్ చేసి అందులో ఫీచర్స్ ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు ఎవరో భయపడాల్సిన అవసరం లేదని శక్తి యాప్ మీ రక్షణకు కవచంలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతివాడ శంకర్ మహిళా పోలీస్ నిర్మల అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్వరి చేతులమీదుగా రైన్ కోట్లు వితరణ

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : రాష్ట్ర సిప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి చేతుల మీదుగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గుమ్మలక్ష్మీపురం లో జియ్యమ్మ వలసకుమండలానికి చెందిన సత్యసాయి సేవా సంఘం కన్వీనర్ కోలక నాగరాజు ఆధ్వర్యంలో జియ్యమ్మ వలస గుమ్మలక్ష్మీపురం కురుపాం మండలాలకు చెందిన విలేఖరులకు రైన్ కోట్లను పంపిణీ చేసి ధాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి సేవాభావం కలిగి ఉండాలని ఈ విధమైనసేవా కార్యక్రమాలు మరెన్నో చేసి ఆ స్వామి అనుగ్రహం పొందాలని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమం లో జియ్యమ్మ వలస సర్పంచ్ గుణుపూరు జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కాలువలో స్నానానికి దిగి ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి

విశాలాంధ్ర-రంపచోడవరం : రంపచోడవరం ఆశ్రమ బాలుర పాఠశాల లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. రెండు రోజులు క్రితం హాస్టల్ నుండి బయట కు వెళ్లిన తొమ్మిదవ తరగతి విద్యార్థి సోమవారం సిరిగిందలపాడు రిజర్వాయర్ వద్ద శవమై కనిపించాడు. రంపచోడవరం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సిరిగిందలపాడు రిజర్వాయర్ వద్ద బాలుడు మృత దేహం ఉందని సోమవారం గ్రామస్తులు గుర్తించారు. వెంటనే సమాచారాన్ని రంపచోడవరం పోలీస్ వారికి అందించడంతో అక్కడికి చేరుకున్న రంపచోడవరం సీఐ ఎన్ సన్యాసినాయుడు ఎస్ఐ వెంకటరావులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు అనంతరం ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు ఈ క్రమంలో మృతి చెందిన బాలుడు విండెల వివేకానంద రెడ్డి (14) గా గుర్తించారు. దీనితో మృతదేహాన్ని గుర్తించేందుకు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు తల్లిదండ్రులు ఆసుపత్రి వద్దకు వచ్చి మృదేహాన్ని పరిశీలించి తమ కుమారుడిగా గుర్తించారు. రంపచోడవరం లోని స్థానిక గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వివేకానంద రెడ్డి శనివారం పాఠశాల నుండి బయటికి వెళ్ళాడని మరో ఆరుగురితో కలిసి స్నానానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలువలో కొట్టుకుపోవడం జరిగిందని సోమవారం ఉదయం స్థానిక సిరిగిందలపాడు రిజర్వాయర్ వద్ద మృదేహం లభ్యమైందని ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్‌గా సుబ్బారావు ప్రమాణ స్వీకారం

విశాలాంధ-దుంబ్రిగుడ : మండలంలో గుంటసీమ పిఎసిఎస్ బ్యాంక్ నూతన చైర్మన్‌గా పాంగి సుబ్బారావుతో పాటు డైరెక్టర్లుగా జి.గంగాధర్, టీ కేశవరావులను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పి ఎస్ ఎస్ బ్యాంక్ కార్యాలయంలో విజయనగరం ఆర్టిసి రీజినల్ జోనల్ చైర్మన్ ఎస్ దొన్నుదొర ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి జెండా పట్టుకుని కష్టపడిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం గుర్తించి న్యాయం చేస్తుంది అన్నారు. అందుకు నిదర్శనంగా ఈ పదవులు ఇవ్వడమే ఉదాహరణకు చెప్పవచ్చన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పార్టీ అభివృద్ధికి పనిచేయాలని కోరారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ డైరెక్టర్లు రైతులకు సకాలంలో రుణాలు అందించి వారి అభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కే ఆనంద్, ఆ పార్టీ నాయకులు టి సుబ్బారావు, ఏం స్వామి, ఏం సింహాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్ప శ్రీనివాస్
- ఎటపాక మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-ఎటపాక : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎటపాక పంచాయతీలోని చెన్నంపేట, చంద్రంపాలెం, బొజ్జిగుప్ప, మేడువాయి, రాయిగూడెం, లయన్స్‌నగర్, రాజుపేట, తునికిచెరువు గ్రామాల్లో సోమవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయాన్నే ఇంటింటికి తిరుగుతూ అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్ప శ్రీనివాస్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ముప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా మహిళల అభ్యున్నతే ధ్యేయంగా సౌకర్యార్థం సీఎం చంద్రబాబునాయుడు మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారన్నారు. రైతన్నల సంక్షేమం కోసం భరోసా కల్పించి అన్నదాత పథకాన్ని అమలుచేస్తున్నారని తెలిపారు. నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరి కళ్ళల్లో సంతోషం కనిపిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా చంద్రబాబు నెరవేరుస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని తామంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, వీఆర్వో రామ్మూర్తి, పసుపులేటి రాంబాబు

ఏనుగుల గుంపు కదలికలపై అటవీ శాఖ రాష్ట్ర బృందం పరిశీలన

అటవీశాఖ ముఖ్య సంరక్షణ అధికారి శాంతి ప్రియ పాండే

విశాలాంధ్ర-కొమరాడ : ఒడిస్సా ప్రాంతం నుంచి మన్యం జిల్లాలోని గత 8 సంవత్సరాలుగా తిష్ఠ వేసిన ఏనుగుల గుంపు కదలికలపై పరిశీల చేస్తున్నట్లు అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారి శాంతి ప్రియ పాండే సోమవారం సోమవారం గుమ్మడ సమీపంలో ఆమె పరిశీలించారు. ఏనుగులు గుంపును అటవీ శాఖ రాష్ట్ర అధికార బృందం సభ్యులు పరిశీలన చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర బృంద సభ్యులు స్థానికంగా ఉన్న అటవీశాఖ అధికారులు వద్ద ఏనుగుల కదిలిగులపై ఆరా తీశారు. ఏనుగులు ఎక్కువగా ఎటువంటి ప్రాంతాల్లో ఉండడానికి ఇష్టపడుతున్నాయి. ఏ కాలంలో ఎటువైపు ప్రయాణం చేస్తున్నాయి అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏనుగుల వల్ల ఇప్పటివరకు ఎంతవరకు ప్రయాణ ఆస్తి నష్టాలు జరిగాయి అన్న వివరాలకు స్థానిక అధికారులు అందజేశారు. ముఖ్యంగా ఏనుగులు కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి వాటి ఆలోచనలకు ముందస్తుగా అడివిశాఖ అధికారులు గ్రహించి ప్రజలను ఏనుగుల బారిన పడకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని ఈ సందర్భంగా బృంద సభ్యులు తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న రైతులు తమ పంట పొలాలను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసి ఆర్థికంగా నష్టపరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులకు తెలిపారు. ఏనుగులను శాశ్వతంగా అటవీ జూ ప్రాంతాలకు తరలించి ఈ ప్రాంత రైతులను పూర్తిగా ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఏనుగుల కదిలిగులపై పరిశీలన చేసి ప్రజలకు రైతులకు ఇబ్బంది లేకుండా ఏనుగులను దిశను మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. ఈ పరిచయంలో డిఎఫ్ఓ ప్రసునా, అడవి శాఖ అధికారులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : ముంచంగిపుట్టు మండల పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారి జి మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండల రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూర్యనారాయణ మూర్తి మండల అధ్యక్షులు టు సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోరాజ్మా విత్తనాలు 334 క్వింటాలు సుమారు 1800 ఎకరాలకి వచ్చింది.ఈ విత్తనాలు 90 పర్సంట్ రాయితీతో రబీలో పంట వేసుకునే రైతులకి మాత్రమే ఇవ్వటం జరుగుతుంది.అన్ని పంచాయతీ లో మంగళవారం నుంచి ఆ రైతు సేవ కేంద్రాల పరిధిలో ఉండే రైతులని గుర్తించి గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఇవ్వటం జరుగుతుంది.పంట వేసే రైతులు తమ ఆధార్, పట్టా జెరాక్స్ లు వ్యవసాయ సహాయకులు అందించాలన్నారు విత్తనాలు తీసుకువెళ్ళాలి. విత్తనశుద్ధి సుడోమోనస్ 500 గ్రాములు విత్తనాలతో పాటు రైతులకి ఇవ్వటం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సుజనకోట ఎంపిటిసి సూపర్ ఎంపిటిసి దామోదరం కించయిపుట్టు మాజీ టిడిపి.ప్రెసిడెంట్ బలరాం మండల వైసిపి అధ్యక్షులు పద్మారావు సిపిఎం నాయకులు ఎం ఎం శ్రీను మండల ప్రజా ప్రతినిధులు పకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

గిడ్డి ఈశ్వరి నిరసనతో దిగొచ్చిన అధికారులు

బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లిస్తామని ఎస్పీ హామీ

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతలవీధి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై వినాయక విగ్రహ నిమజ్జన శ్రేణులపై ఆదివారం రాత్రి హుకుంపేట నుండి పాడేరు వైపు వస్తున్న స్కార్పియో ఢీకొట్టిన ప్రమాదంలో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందగా,తాజాగా కేజీ హెచ్ లో చికిత్స పొందుతున్న వంతాల దాలమ్మా కూడా మృతి చెందారు.ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి బాధిత కుటుంబాలతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. ఆమె నిరసనతో అధికారులు దిగొచ్చారు. ఎస్పీ అమిత్ బర్దర్ జాతీయ రహదారిపై బైఠాయించిన గిడ్డి ఈశ్వరి దగ్గరకు వచ్చి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.దీంతో బాధిత కుటుంబాలు గిడ్డి ఈశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శ్రీ రామగిరి గ్రామంలో శబరి గోదావరి నదుల వరద బాధితులకు సోమవారం స్థానిక తహసిల్దార్ సరస్వతి, స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ కుమార్, వీఆర్వో సోడే రామకృష్ణ, ఉప సర్పంచ్ దుర్గారావు, గుండె పూడి లక్ష్మణరావు, కమ్మసిచ్చుసత్యనారాయణ, ఆత్మకూరి కాంతారావు, నాలారపు సత్యనారాయణ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

పాడేరు గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతుంది?

- బాలికలు బయటికి వెళ్తున్న పాఠశాల యజమాన్యం పట్టించుకోరా?
- ఆదివారం ఉదయం ఓ విద్యార్థి చెప్పాపెట్టకుండా వెళ్లి గాయాలతో రావడం ఏంటి?
- ఆలస్యంగా వెలుగుచూసిన వైనం?

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు జిల్లా కేంద్రం, ఐటిడిఎ, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న గురుకుల బాలికల పాఠశాలలోఅసలు ఏం జరుగుతుంది? బాలికలు పాఠశాల యజమాన్యం అనుమతి లేకుండా బయటికి వెళ్తున్న పాఠశాల యజమాని పట్టించుకోరా? ఆదివారం ఉదయం ఓ విద్యార్థిని ఎవరికి చెప్పాపెట్టకుండా బయటికి వెళ్లి సాయంత్రం గాయాలతో రావడం ఏంటి? అసలు ఆ విద్యార్థిని ఎవరితో వెళ్ళి అలా గాయాలతో వచ్చింది?విచారించాల్సింది పోయి అఘా మేఘాలుగా తల్లిదండ్రులకు చావుకబురు చల్లగా చెప్పినట్లు కబురు పంపి వారితో వాగ్వివాదం చేయడం ఏంటి? ఆనోట ఈ నోట ఇలా ఆలస్యంగా వెలుగు చూసినా వైనం? ఇది కాగా గతంలో కూడా అనేక సంఘటనలు ఇదే బాలికల పాఠశాలలో ఇటువంటి ఘటనలు జరిగిన కనీసం పాఠశాల యజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా ఉండడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. పక్కన ఉన్న ఏకలవ్య పాఠశాలలో ఇటువంటి ఘటనల చోటుచేసుకున్న నేపథ్యంలో అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుని జైలు పాలు చేశారు అది మరవక ముందు ఆటువంటి ఘటన లాంటిదే ఇది కూడా ఎందుకు కాకపోకూడదు? ఈ విషయం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దృష్టిలో పెట్టినా స్పందించక పోవడం కూడా బాదకమే అంటే గిరిజన పిల్లలు తెలిసి తెలియక ఏమైనా తప్పు చేస్తే ఇలానే వదిలేస్తారా? అనేది ప్రశ్న? ఇప్పటికైనా స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

వరద ముంపు గ్రామాలలో నాటు పడవలపై వెళ్లి పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : వి ఆర్ పురం మండలంలో సంబవించిన గోదావరి శబరి నదుల వరదల కారణంగా మండలంలో సుమారు 50 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో రోడ్లు బ్లాక్ అవ్వడం వలన నాటు పడవలపై అత్యవసర పరిస్థితులలో సెప్టెంబర్ 1వ తారీకున ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ ఇచ్చు కార్యక్రమము ఉన్నందున మండలములో ఎన్ని విపత్కర పరిస్థితులు ఎదురైన అన్ని గ్రామాలలో ఉన్న పెన్షన్ దారులకు నాటు పడవలపై వెళ్ళి పెన్షన్ ఇచ్చు విదముగా మండల పరిషత్ అధికారి పి. ఇమ్మానుయేల్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు, మండల సచివాలయ సిబ్బంది వరద ప్రవాహాన్ని ఎదుర్కొని నాటుపడవలపై ముంపు గ్రామలకు వెళ్లి రిహాబిడేషన్ కేంద్రాలకు చేరుకొని పెన్షన్ లు ఇస్తున్నందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులను, సిబ్బందిని ప్రజలు అభినందించారు .

ఎస్.సి.మహిళలకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి.వెంకటేశ్వరరావు వెల్లడి

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ పాఠశాలలో హెవీ మోటార్ వెహికల్ (హెచ్.ఎం.వి) డ్రైవింగ్ శిక్షణకు జిల్లా లోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలు సెప్టెంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తుకు కనీసం ఒక సంవత్సరం కాలపరిమితి గల లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ (ఎల్.ఎం.వి.), హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లెర్నర్స్ లైసెన్సు రిజిస్ట్రేషన్ (ఎల్.ఎల్.ఆర్.) పత్రాలను జత చేసి కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ, డా.మర్రిచెన్నారెడ్డి భవనం, కంటోన్మెంట్, విజయనగరం - 535 003 వారి కార్యాలయానికి ఈ నెల 5వ తేదీలోగా సమర్పించాలని కోరారు.ఇతర వివరాలకు 90300 14742, 96424 60838, 96526 00967 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో అన్న సమారాధన

విశాలాంధ్ర-మోతుగూడెం : అల్లూరి జిల్లా, చింతూరు మండలం,మోతుగూడెంలో ఉన్నటు వంటి సిఆర్పిఎఫ్ ఎ42 బెటాలియన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నవరాత్రుల్లో భాగంగా సోమవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోతుగూడెం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-హుకుంపేట: మండల కేంద్రంలో మోదకొండమ్మవీదీలోని వినాయక నవరత్నాలు సందర్భంగా కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించి సోమవారం 12 గంటలు నుంచి అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమని వార్డు నెంబరు వెంకట్, నాగేశ్వరావు విదీ ఉద్యోగులు ప్రజలు మెయిన్‌రోడ్డు వ్యాపారులు కాంట్రాక్టులు ఆర్ధిక సహాయంతో ఈ కార్యక్రమం చేసామని కమిటి సభ్యులు తెలిపారు.

వినాయక నిమజ్జన ఊరేగింపులో డీజే బాక్సులకు అనుమతులు లేవు : ఎస్సై

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : వినాయక నిమజ్జనం ఊరేగింపులో డీజే బాక్సులకు అనుమతులు లేవనీ స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఊరేగింపులపై ప్రత్యేకంగా వివరాలు తెలియజేశారు. సాయంత్రం 6 గంటల లోపలే నిమజ్జనాలు పూర్తి చేయాలని, మద్యపానంతో వాహనాలు నడపరాదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ విఘ్నేశ్వర సన్నిధిలో అన్నదానం

విశాలాంధ్ర-వి ఆర్. పురం. : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రాజుపేట కాలనీ గ్రామంలో శ్రీ సాయిబాబా ఆలయ సమీపాన మండపంలో పూజలు అందుకుంటున్న శ్రీ విఘ్నేశ్వర సన్నిధిలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తజనులు తరలివచ్చి స్వామివారి అన్న ప్రసాదాలను స్వీకరించి తన్మయత్వం చెందారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్త కమిటీ వారు తగు ఏర్పాట్లను చేశారు.

దారకొండలో దుకాణాలను తనిఖీలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం దారకొండలో దుకాణాలను సీలేరు ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. దారకొండలో యూరియా బస్తాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని పత్రికల్లో వచ్చిన నేపథ్యంలో దారకొండలో ఉన్న దుకాణాలను ఈ సందర్భంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో ఎటువంటి యూరియా బస్తాలు లభ్యం కాలేదు. రైతులకు ఎరువులు, క్రిమి సంహారక మందులు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

వనరులు ఉన్న ప్రాంతంలోనే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలి

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య, వైకాపా మండల అధ్యక్షుడు గణబాబు.

విశాలాంధ్ర-చింతపల్లి : వనరులు ఉన్న ప్రాంతంలోనే కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విరివిగా పండే కాఫీ పంటకు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్ ను మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలం శెట్టి పాలెం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం, అందుకు అధికారులు శరవేగంగా దస్త్రాలు తయారు చేస్తుండడం ఈ ప్రాంత ప్రజలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ల కుటిల నీతి తేటతెల్లం అవుతుందన్నారు. మాకవరపాలెం మండలం శెట్టి పాలెం గ్రామంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు సుమారు 12 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి దానికి సంబంధించిన దస్త్రాలు ప్రభుత్వానికి అందజేసినట్లు తమకు సమాచారం ఉందన్నారు. శెట్టి పాలెం గ్రామంలో కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయుటకు తెరవెనుక మంతనాలు జరుపుతున్నారనీ, కాఫీ, మిరియాలు విస్తారంగా పండే చింతపల్లి, గూడెం కొత్తవీధీ, కొయ్యూరు, జి.మాడుగుల మండలాలలో కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ పెట్టకుండా మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలం శెట్టి పాలెం గ్రామంలో ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు.గిరిజన ప్రాంతంలో కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ పెడితే ఇక్కడున్న కొంతమంది నిరుద్యోగ యువతకైనా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ మైదాన ప్రాంతానికి తరలించడానికి అధికారులు అనేక సాకులు చూపుతున్నారని, మన్య ప్రాంతం శీతల ప్రాంతమనీ, ప్రభుత్వ భూమి లేదని, జాతీయ రహదారికి పక్కనుండాలనీ అనేక సాకులు చూపుతున్నారన్నారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉండి జాతీయ రహదారికి దగ్గరగా ఉన్న చింతపల్లిలో %జూ% కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ పెట్టడానికి అభ్యంతరం ఏమిటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఆదివాసి దినోత్సవం నాడు పాడేరు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనులకు వరాల జల్లు కురిపిస్తారనీ ఎన్నో ఆశలు పెట్టుకున్న గిరిజనులకు వరాలు కాదుకదా, ఆదే రోజు ఈ ప్రాంతంలో నిర్మించాల్సిన కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ ను వర్చువల్ విధానం ద్వారా మైదాన ప్రాంతమైన మాకవరపాలెం మండలం శెట్టి పాలెం గ్రామంలో శంకుస్థాపన చేయడం వెనుక ఆంతర్యం ఏమిటన్న విషయాన్ని యావత్ గిరిజన సమాజం ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జీవో నెంబరు 3 పై ఏదైనా హామీ ఇస్తారనీ ఆశించిన గిరిజన నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లి మెగా డిఎస్ సీ లో గిరిజన నిరుద్యోగ యువతకు మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని ఆరోపించారు. కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ శాసన సభాపతి ఇలాఖలో ఏర్పాటు చేసి ఆయన మెప్పు పొందాలనీ ఉవ్విలూరుతున్న జిసిసి ఎండీ, అల్లూరి, అనకాపల్లి జిల్లా కలెక్టర్ల ద్వందవైఖరిని ఈ సందర్భంగా వారు తప్పు బట్టారు.గిరిజనులకు అండగా నిలవాల్సిన గిరిజన సహకార సంస్థ ఎండీ, కలెక్టర్లు కాఫి ప్రాసెసింగ్ యూనిట్ ను మైదాన ప్రాంతానికి తరలించడానికి కృషి చేయడం విడ్డూరంగా ఉందన్నారు.దీనిపై జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వెంటనే స్పందించి కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ మైదాన ప్రాంతానికి తరలించడానికి ఎండీ చేస్తున్న కుటీల ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. దీనిని అడ్డుకోలేక పోతే గిరిజన ద్రోహిగా మిగిలి పోతారని హితవు పలికారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ చింతపల్లి లో ఏర్పాటు చేయడానికి రాజకీయాలకు అతీతంగా పార్టీ జెండాలు పక్కన పెట్టి పదవుల్లో ఉన్న నాయకులు అందరూ ఒకే వేదిక పైకి వచ్చి పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వారితో పాటు అన్ని ప్రజా సంఘాలు, నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు ఒక తాటి మీదికి రావాలనీ కోరారు.లేకుంటే కాఫీ ప్రొసెసింగ్ యూనిట్ కాదు కదా ఏవి గిరిజన ప్రాంతాల్లో పెట్టకుండా అడ్డుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. వనరులన్నీ ఉండి ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితికి గిరిజనులు వెళ్లరాదని ఈ సందర్భం గా యావత్తు గిరిజన సమాజం స్పందించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

గుంతల రహదారులను పూడ్చడంలో కూటమి ప్రభుత్వ విఫలం

విశాలాంధ్ర-చింతపల్లి : రహదారులను గుంతలు లేకుండా చేస్తామన్న కూటమి ప్రభుత్వ మాటలు నీటి మూటలు అయ్యాయని బలపం పంచాయతీ ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. మండలంలోని లోతుగెడ్డ గ్రామ సమీప వంతెన నుంచి బలపం కోరుకొండ వెళ్లే ప్రధాన రహదారి ఈ మధ్యకాలంలో అల్పపీడన ప్రభావాలతో కురిసిన వర్షాలకు మరింత గుంతలుగా ఏర్పడడంతో పాటు, కనీసం పాదాచారులు నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బందికరంగా చిత్తడి చిత్తడిగా తయారైందని, ఇటువంటి రహదారి సమస్యను పరిష్కరించలేని కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఎంతో అభివృద్ధి చేసామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పంచాయతీలో 33 గ్రామాలకే గాక ఆ పంచాయతీని ఆనుకుని ఉన్న ఇదే మండలానికి చెందిన మరో రెండు పంచాయతీల ప్రజలు, అదేవిధంగా ఒడిస్సా సరిహద్దు పంచాయతీలు, గ్రామాల ప్రజలకు ఆధారంగా ఉన్న ఈ ప్రధాన రహదారి దుస్థితిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఆ పంచాయతీలోని ప్రజలే గాక, విధులు నిర్వర్తించేందుకు వెళ్లే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు సైతం ఈ పంచాయతీ లోని గ్రామాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా చూసినప్పటికీ కూటమి ప్రభుత్వం కావడం వలన ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆ పంచాయతీ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చంద్రన్న వస్తారు అభివృద్ధి చేస్తారు అనే వాగ్దానాలు ఏడాదికావస్తున్న నెరవేరకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర రాష్ట్రాలలో ఉన్న కూటమి ప్రభుత్వాలకు ఇటువంటి మారుమూల ప్రాంతంలో ఉన్న అధన్న రహదారుల దుస్థితి అగుపించడం లేదా రో అని ఆ పంచాయతీ ప్రజలుప్రశ్నిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఉన్న కూటమి పార్టీల నాయకుల ద్వారా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వాలు మారుమూల ప్రాంతాల రహదారుల దుస్థితిని దూరదృష్టితో పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా ఆ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

30 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో 30 కీలకమైన పథకాలు

- గిరిజన ప్రాంతాల నుంచి గ్లోబల్ ఐటీ హబ్ వరకు చంద్రన్న పాలన
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీ లో పర్యటిస్తూ విలేఖర్లతో మాట్లాడిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ మూడు దశాబ్దాల కాలంలో నాలుగు సార్లు సిఎంగా బాధ్యతలు చేపట్టి, ప్రజల కోసం అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారు. రాష్ట్రాన్ని ఆధునికత వైపు నడిపించడంలో, ఐటీ రంగానికి నాంది పలకడంలో, రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడంలో, డిజిటల్ గవర్నెన్స్ ను ప్రవేశపెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ: చంద్రబాబు పాలనలో గిరిజన సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం దక్కింది. అరకూ వ్యాలీ, ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలు విస్తరించాయి. గిరిజన యువతకు విద్యా వసతులు, హాస్టల్‌లు, స్టైపెండ్లు కల్పించారు. అరకూ వ్యాలీని జాతీయ పర్యాటక పటంలో నిలిపారు. గిరిజన మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక బలాన్ని కల్పించారు. గిరిజన కళలు, సాంస్కృతిక వారసత్వానికి ప్రోత్సాహం అందించారు. అరకూ కాఫీని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. జీవో నెంబర్ 3 ద్వారా 100% ఉద్యోగ అవకాశాలు కల్పించారూ. గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సాహం ఇచ్చారు.

ప్రజల వద్దకే పాలన-జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ ఉద్యమం, మహిళలకు దీపం పథకం, డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు బిసిలు, మైనారిటీలకు ప్రత్యేక పథకాలు విద్యుత్ రంగ సంస్కరణలు, హైటెక్ సిటీ, ఐటీ అభివృద్ధి, విజన్ 2020, డిజిటల్ గవర్నెన్స్, అన్నా క్యాంటీన్లు, నదుల అనుసంధానం రియల్ టైం గవర్నెన్స్, అమరావతి రాజధాని నిర్మాణం, పేదరిక నిర్మూలన, గరిజన సంక్షేమ పథకాలు, అరకూ అభివృద్ధి, అరకూ కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, జీవో నెంబర్ - ద్వారా 100% గిరిజనులకు ఉద్యోగం అవకాశలు, ఈ మూడు దశాబ్దాల్లో అమలు చేసిన సంస్కరణలు రాష్ట్రానికి కొత్త దిశ చూపడమే కాకుండా, గిరిజన ప్రాంతాలు సహా ప్రతి వర్గం ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు యూనిట్ ఇంచార్జి లు లక్ష్మణ్ గాలి నరసింహ మూర్తి సుందరరావు మాజీ ఎంపీటీసీ దేముడు నూకరాజు టీడీపీ నాయకులు వీరమల్లు శివ సన్నిబాబు సురేష్ చంటి నాగేష్ బిడ్డా మహేష్ కృష్ణ రాజు గణేష్ తదితరులు ఉన్నారు.

హోమియో డాక్టర్ రంగాచారి సేవా జీవితం వైద్య వ్యవస్థకే ఆదర్శం



విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ పట్టణ పరిధి దేవరపేట వీధిలో నలభై సంవత్సరాలుగా ఉచితంగా హెూమియో వైద్యం అందించి,వేలాది మంది రోగుల బాధలను తీరుస్తూ సమాజానికి అమూల్యమైన సేవలందించిన బుక్కపట్నం వెంకటరంగాచారి(93) స్వస్థలం పాలకొండ మండలంతంపటాపల్లి గ్రామానికి చెందిన హెూమియో డాక్టర్ రంగాచారి ఆదివారం రాత్రి శ్రీకాకుళంలో వృద్ధాప్యం వలన కన్నుమూశారు.ఈ వార్త పాలకొండ ప్రజలను మౌనంలో ముంచెత్తింది. సేవా తపనతో నిండిన వైద్య జీవితం రంగాచారి వైద్యాన్ని వృత్తిగా కాకుండా సేవగా భావించేవారు.ఆయనకు లభించిన పెన్షన్ మొత్తాన్ని సైతం మందులు కొనుగోలు చేయడానికి ఖర్చు చేసి,పేద ప్రజలకే కాకుండా అన్ని వర్గాల వారికి ఉచితంగా వైద్య సేవలు అందించి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేసేవారు.ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అందించిన ఈ వైద్య సేవలు మానవతా విలువలతో నిండినవే. నిరాడంబరత ఆయన స్వభావంప్రచార ఆర్భాటం, పేరు ప్రఖ్యాతులు ఆయనకు నచ్చేవి కావు.రోగులు ఆరోగ్యవంతులవుతారనే ఆనందం ఆయనకు అతిపెద్ద ప్రతిఫలం. అందువల్ల ఆయన సేవలు సమాజంలో మౌనంగా,కానీ ప్రభావవంతంగా సాగాయి. రంగాచారి మరణం పాలకొండ ప్రాంత ప్రజలకు తీరని లోటు.ఆయన చూపిన సేవా మార్గం భవిష్యత్ తరాలకు ప్రేరణ.మానవతా భావంతో నిండిన ఈ సత్పురుషునికి పాలకొండ పట్టణంతో పాటు తదితర ప్రాంత ప్రజలు తరతరాల పాటు ఋణపడి ఉంటుంది.

వైకాపా అగ్ర నాయకుడు కన్నబాబును ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర-పాలకొండ : ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి వర్యులు మాకు అత్యంత ఆప్తులు కురసాల కన్నబాబు, తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పేర్కొన్నారు సోమవారం కాకినాడలో కన్నబాబును పరామర్శించారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ కురసాల సత్యనారాయణ మృతి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో కన్నబాబుకి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీతో పాటు వంగర మండల జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావు,రేగిడి ఆమదాలవలస మండల పరిషత్ ఉపాధ్యక్షులు వావలపల్లి జగన్మోహన్రావు, పాలకొండ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కణపాక సూర్య ప్రకాష్ రావు పణుకువలస ఎంపీటీసీ కోట అజయ్ కుమార్, అర్దలి మాజీ సర్పంచ్ నల్లి శివప్రసాద్, పాలకొండ పట్టణ వైస్సార్సీపీ అధ్యక్షులు ఐదవ వార్డ్ కౌన్సిలర్ వెలమల మన్మధరావు, వీరఘట్టం మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ వైశ్యరాజు గోవిందరావు, బూర్జ మండల వైసీపీ నాయకులు జల్లు జగదీశ్వర్ రావు ఉన్నారు.

నెలవారీ ఎలక్ట్రీషియన్ & ప్లంబింగ్ యూనియన్ నిర్వహణ

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన నెలవారీ ఎలక్ట్రీషియన్ & ప్లంబింగ్ యూనియన్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు వాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకువేలి లో గల వంతల బొందు అకాల మరణానికి చింతిస్తూ యూనియన్ సభ్యులు అందరు 2 నిమషాలు మౌనాన్ని పాటించి బొందు వాళ్ళ కుటుంబసభ్యులకు మోనోధైరణాన్ని ఇవ్వాలని దేవుని ప్రార్థించారు అనంతరం యూనియన్ సభ్యులతో. సంతాపాన్ని తెలియజేశారు అదేవిధంగా. యూనియన్‌లో సభ్యులు ఎవరు ఒప్పుకున్న పనులు వారు పూర్తి చెయ్యకుండా వేరేపనికి వెళ్లకూడదని సమావేశంలో ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాయుడు ఎకౌంట్టెంట్ సాయి, జగదీష్, చందు దేవరాజు మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు జరిగేది ఎప్పుడు?

విశాలాంధ్ర-హుకుంపేట: ప్రతి మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని న్యాయస్థానం అదేసలి చ్చిన ఇక్కడ మండలంలో విస్తరణ పనులు జరగడం లేదు. ప్రయాణికు లకు ఎటువంటి ఆటంకాలు కలగ కుండా ఉండేందుకు గాను ప్రతి మండల కేంద్రంలో తప్పనిస రిగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఆదేశాలను అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హుకుంపేట మండ లంలో రోడ్డుకు ఇరువైపులనున్న దుకాణాలకు తొలగించాలని గతంలో నోటీసులు జారీ చేశారు. అయితే ఇప్పటికి రోడ్డు కిరువైపున ఉన్న దుకాణాలు తొలగింపు కార్యక్ర మాలు చేపట్టలేదు. రోడ్డు వెడల్పు కోసం మండల రెవెన్యూ అధికా రులు గతంలో కొలతలను కూడా తీశారు. కానీ ఇప్పటివరకు ఎటు వంటి విస్తరణ పనులు చేపట్టలేదు. ఇక్కడి మండల కేంద్రం మెయిన్ రోడ్డులో నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డు వెడల్పు తక్కువ ఉండటంతో ప్రయా ణికులు వాహనాలు రాకపో కలకు ఇబ్బందులు కలుగు తున్నాయి. ఇక్కడ ప్రతి శనివారం వారపు సంత జరు గుతున్నప్పుడు ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దీంతో ప్రయా ణికులు నాన్న ఇబ్బందులు పడుతు న్నారు. రోడ్డు విస్తరణ పనులు చేప ట్టాలని పాడేరు, అరకు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు కూడా చేసిన ఇప్పటికీ ఎటువంటి పనులు చేపట్టకపోవడం విచార కరమని మండల వాసులు అంటున్నారు. ఇప్పటికైనా తక్షణమే అధికారులు స్పందించి న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల అనుగుణంగా రోడ్డు విస్తరణ పనులు చేసి ప్రయాణి కులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాఫీకి సోకే బెర్రీ బోరర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకునే అప్రమత్తంగా ఉండండి

కాఫీ రైతులకు అవగాహన కల్పిస్తున్న కాఫీ ఏఈఓ ధర్మారాయి

విశాలాంధ్ర-చింతపల్లి : కాఫీకి సోకే బెర్రీ బోరర్ వ్యాధి పట్ల కాఫీ రైతులు అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని కాఫీ ఏ ఈ ఓ ధర్మారాయి అన్నారు. అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు లతో కలిసి సోమవారం ఆ పంచాయతీలోని భూసులకోట, ఉసిరిపుట్టు, మాడెంబంద గ్రామాలలో కాఫీ రైతులకు కాఫీ బెర్రీ బొరర్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. అరకు తదితర ప్రాంతాలలో కాఫీకి ఈ వ్యాధి సోకిందని, అటువంటి పరిస్థితి ఈ ప్రాంతంలో రాకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని రైతులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో గిరి రైతులకు కాఫీ వంట ప్రధాన ఆర్థిక వనరు అన్నారు. అటువంటి కాఫీ పంటకు వ్యాధులు సోకితే తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. అటువంటి సమస్యలను ఆదిలోనే అంతం చేయాలనే లక్ష్యంతో కాఫీ రైతులకు కాఫీకి సోకే అవకాశం ఉన్న బెర్రీ బోరర్ వ్యాధి వట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలను కాఫీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ సీ బాలకృష్ణ, కాఫీ లైజన్ వర్కర్లు కిముడు గిరి ప్రసాద్, కవడం కృష్ణ, రమణ బాబు, అధిక సంఖ్యలో మూడు గ్రామాలకు చెందిన కాఫీ రైతులు పాల్గొన్నారు.

హెచ్ఎంతో పాటు వార్డెన్, మరో 5గురు విధులు నుండి సస్పెండ్ : ఐటీడీఏ పిఓ

విశాలాంధ్ర-రంపచోడవరం : ఆగస్టు నెల 30వ తారీకున రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలురపాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వి. వివేకానంద రెడ్డి మృతి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారం రోజులలో నివేదిక సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్ను ఆదేశించడం జరిగిందని రంపచోడవరం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం సాయంకాలం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఆగస్టు నెల 30వ తారీఖున రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వి.వివేకానంద రెడ్డి శనివారం సాయంకాలం నుండి కనబడుటలేదని ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన అందరూ ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు వెళ్లి వెతికిన కనబడలేదని ఈ మృతుడి పై నిర్లక్ష్యం వహించి నందుకు ప్రధానోపాధ్యాయులు టి. రాజబాబు,వార్డెన్ కుంజం. వెంకన్న దొరను, సెకండ్ గ్రేట్ టీచర్ గరుజుల ధరణిధర్ ను, సి ఆర్ టి లు యం. సత్యనారాయణ ను, లోత చంటిబాబును, సిఆర్టి ఫిజికల్ డైరెక్టర్ కె ప్రసాదరావు దొరను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. విద్యార్థి మృతి పై పూర్తిస్థాయి విచారణ అనంతరం తప్పు ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎన్నో మరెన్నో జీపులు జిమ్మికులు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టిన చరిత్ర?

విశాలాంధ్ర-పాడేరు : అమాయక గిరిజనుల అమాయకత్వనీ ఆసరాగా తీసుకొని ఎన్నో మరెన్నో జీపులను జిమ్మికులు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టిన చరిత్ర? మన కొమ్మోజీకి (జి మాడుగుల వాసికి) ఉందంటే నమ్మశక్యంగ లేదా? అంటే ఉందనే చెప్పాలి. ఇప్పటికే సుమారు 10 నుంచి 15 జీపులు వరకు జిమ్మికులు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టి సొమ్ము చేసుకొన్నారు. రికార్డులు తారుమారు చేయడం మొదలుకొని సాసి మీద నెంబర్లు మార్చడం వరకు దిట్ట ఒక రోజు లోనే తారుమారు చేయగల సత్తా మన కొమ్మోజీ సొంత మంట నమ్మకం లేదా? పాడేరు జి మాడుగుల రోడ్డు వైపు తిరిగే ఏ ఒక జీపు ఓనర్ కి చెప్పిన ఇట్టె మన వాడి కోసం చెప్తారు అంటే ఎంత పేరు ప్రఖ్యాతలు పొందరో ఇట్టె అర్థం చేసుకోవాలి. మరో విశేషం ఏమిటంటే పైన పట్టరం లోన లోటరం అనట్టు మన వాడు తెచ్చిన జీపు సుందరీకరణ చేసి రూ 4 లక్షలు నుండి రూ 5 లక్షలు డిమాండ్ బట్టి కంపెనీ కి కూడా లేని ఖరీదు చేసి అమాయక గిరిజనులకు కట్టబెట్టిన సందర్భాలు లేకపోలేదు. అంటే అన్ని వైపుల ఆదాయం సమకూరుస్తున్నడనమటా వాస్తవానికి సాసి మార్చడం అవసరం తప్పుకాదు కానీ దానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. ఆ ప్రకారం చేయాలి రవాణా శాఖ అధికారుల అనుమతి తప్పని సరి తీసుకోవాల్సి ఉన్నపటికీ అదేమి చేయకుండానే మన వాడు ఇష్టా రాజ్యాంగ చేయడం అమ్మడం చేస్తున్నాడు. ఇలా అనేక జీపులకు ఇప్పటి వరకు చేసిన దాఖలాలు వున్నాయి. చర్యలు తీసుకొంటరో లేదో వేచిఉండాల్సి ఉంటుంది.

రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-బెలగాం : రాహుల్ గాంధీ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పార్వతీపురం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సొండి. సంజీవి మాస్టర్, బిజెపి శ్రేణులు ప్లా కార్డులతో నినాదాలుతో ర్యాలీ చేస్తూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ధర్నా నిర్వహించారు.ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పట్ల అనుచిత పదజాలంతో మాట్లాడి కించపరిచి, ఆ మాతృమూర్తికి అగౌరవపరిచినందుకు నిరసనగా పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో స్త్రీల పట్ల రాహుల్ గాంధీ కి ఉన్న చులకన భావాన్ని ఎండగడుతూ,రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని,రాహుల్ గాంధీ డౌన్ డౌన్ నినాదాలతో ప్లా కార్డులు చేత బూని ర్యాలీని తదుపరి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రమ్మ, జిల్లా కార్యదర్శి భాను, పట్టణ అధ్యక్షులు వి. పార్వతీ, కొమరాడ మండల బిజెపి అధ్యక్షులు డి. సురేష్, మాజీ అధ్యక్షులు సింహాచలము, వీర గొట్టం మండల అధ్యక్షురాలు ప్రశాంతి, నందివాడ సీనియర్ బిజెపి నాయకులు శ్రీనివాస రావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగుల పట్ల నిరంతర దృష్టి



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : బాలగుడబ గ్రామంలో బందలుప్పి వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం 104 వైద్య శిబిరం నిర్వహించి అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారికి పరీక్షలు చేసి కావలసిన మందులు ఇస్తూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి గర్భిణీలకు, బాలింతలకు వృద్ధులకు, అన్నీ పరీక్షలు చేసి వారికి కావలసిన మందులుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం పడడం వల్ల జ్వరాలు ప్రబలే అవకాశముండడంతో రక్త నమూనాలు సేకరించి పరీక్షలు కూడా నిర్వహించాలన్నరు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో రోజు వైద్య పరీక్షలు చేస్తుండాలని. ఎటువంటి వ్యాధి లక్షణాలున్న వారిని త్వరగా గుర్తించి. వైద్యం అందించానాని. విలేజీలో రికవరీ అవ్వకపోతే పీహెచ్సీ కి తేవాలని వైద్య సిబ్బందికి సూచించారు .మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. రోగుల తనిఖీలను ఆన్లైన్లో పొందుపరచాలని, అలాగే దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలు కూడా నెలవారీ సక్రమంగా 104 వాహనాల్లో జరగాలని, అధిక రక్తపోటు మధుమేహం తదితర మందులు రోగులకు సక్రమంగా పూర్తిస్థాయిలో అందాలన్నారు. ప్రజలకు సేవలు అందిస్తున్న 104 వాహనంలో అన్ని మందులు అందుబాటు ఉండాలని సిబ్బందికి సూచించారు. . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,104 సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ మృతి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలో వైస్ ఎంపీపీ గా గతంలో పనిచేసిన శెట్టి గోపన్న 70 సోమవారం మృతి చెందారు. సోమవారం ఉదయం ఆయన స్వగ్రామమైన బల్లుగూడ నివాస గృహంలో గుండెపోటు రావడంతో హుటాహుటిన వారి కుటుంబీకులు అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య సేవలు అందించిన పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వారి కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతికి స్థానిక వైసీపీ కాంగ్రెస్ నాయకులు పలువురు సంతాపాన్ని ప్రకటించారు. ఆయన గతంలో వైస్ ఎంపీపీ గా పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన లేని లోటు మండల గిరిజనులకు తీరని లోటు అని పలు పార్టీల నాయకులు విచారం వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాల అమల్లో ముందంజలో కూటమి ప్రభుత్వం

రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం జీనాబాడు పంచాయతీ జీనబాడు గ్రామంలో మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జి బాబు అధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించి వృద్ధులకు వితంతులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేశారు అనంతరం గ్రామస్థులు తో మాట్లాడి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వృద్ధుల వికలాంగుల అభ్యున్నతి కోసం నాడు స్వర్గీయ ఎన్టీ రామారావు గారు ఆలోచన విధానమే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వృద్ధులకు 4000 పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామని వికలాంగులకు 6000 ఒంటరి మహిళలకు 4000 రూపాయలు అలాగే చికిల్ సెల్ ఎనిమియా వారికి పది వేలు కఠినమైన వ్యాధి అంటే పెరాల్సిస్ వ్యాధి వారికి 15000వేల రూపాయలు విడో మహిళకు 4000 రూపాయలు ఇస్తున్నామని నాడు నారా చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసుకున్నామని అభయస్తం ద్వారా మహిళలకు 500 రూపాయలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారని భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాగే ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మరియు పంచాయతీ సచివాలయ సిబ్బంది మండల అధ్యక్షుడు బుజ్జి బాబు యూనిట్ ఇన్చార్జిలు లక్ష్మణరావు సుందరరావు వైస్ సర్పంచ్ గాలి నరసింహ మూర్తి టీడీపీ నాయకులు వీరమల్లు శివ మాజీ ఎంపీటీసీ దేముడు చిరంజీవి చంటి సురేష్ కృష్ణ రాజు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- పెసా కమిటీ కార్యదర్శి బాలకృష్ణకు ఘన సన్మానం
- తెదేపా అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు

విశాలాంధ్ర-చింతపల్లి : పంచాయతీలోని గ్రామాల అభివృద్ధి కి పెసా కమిటీలు ముఖ్యపాత్ర వహించాలని తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద రావు అన్నారు. చింతపల్లి మండలం చిన్నగడ్డ-2 సెగ్మెంట్లో ఇటీవల పెసా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా చిన్న గడ్డ-2 పెసా కమిటీ కార్యదర్శిగా వంతల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఆధ్వర్యంలో సోమవారం బాలకృష్ణను దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ లోని గ్రామాల అభివృద్ధికి పెసా కమిటీలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ సందర్భంగా పెసా కమిటీ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, అదేవిధంగా తనను సన్మానించిన తెదేపా నాయకులకు, సెగ్మెంట్లోని ప్రజలందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిందాడ. అప్పారావు (చిన్న), మైనార్టీ సెల్ నాయకుడు షేక్ ఖాసిం వల్లి, తెదేపా నాయకులు మర్రి మంగ్లు, కిముడు అప్పారావు, లింగన్న పడాల్ , పెసా కమిటీ మండల ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి ముత్యం సత్యనారాయణ, అనిల్ తెదేపా రైతు కూలీ సంఘం అధ్యక్షుడు భాస్కర రావు, కిల్లో చంద్రశేఖర్, కొర్ర గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

పవిత్రత, భక్తిభావంతో పండుగలు జరుపుకోవాలి : కలెక్టర్, ఎస్.పి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పవిత్రత, భక్తి భావంతో పండుగలను జరుపుకోవాలని, ఆ సమయంలో ప్రభుత్వ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మత సామరస్యంపై కలెక్టర్ ఎస్పీతో కలిసి మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ వివిధ రకాల సంస్కృతులు, సంప్రదాయాలకు నెలవు పార్వతీపురం జిల్లా అని, ఇక్కడ అన్నిరకాల మతాలు సామరస్యంగా ఉండటం విశేషమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో వారి ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ప్రస్తుతం పండుగల వేళ ప్రారంభమైందని గణేష్ చతుర్థి, దసరా, క్రిస్మస్, రంజాన్, గ్రామ దేవతల ఉత్సవాలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఇటువంటి సమయాల్లో డీజేలు, అశ్లీల నృత్యాలు నిషేధమని అన్నారు. శబ్ద కాలుష్యం లేకుండా మైకుసెట్లు ఏర్పాటు చేసుకోవచ్చని, పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తన ఉండరాదని హితవు పలికారు. ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకుంటూ, సోదరభావంతో పండుగలు జరుపు కోవాలని అన్నారు. ముఖ్యంగా గణేష్ నిమజ్జన సమయంలో గొడవలు, కొట్లాటలు వంటివి జరగకుండా పెద్దలు యువతకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, 9వ తేదీలోగా నిమజ్జన కార్యక్రమాలు పూర్తికావాలని తేల్చిచెప్పారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, గెడ్డలు, వాగులు పొంగిపొర్లే అవకాశం ఉందని, కావున నదుల్లోకి ఎవరు దిగరాదని అన్నారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకుండా మత పెద్దలు చూడాలని, అటువంటివి దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు తప్పక పాటించి, పోలీసులకు సహకరించాలని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో ఏఎస్పీ అంకిత సురానా, వివిధ మతాలకు చెందిన పెద్దలు, తహసీల్దార్ సురేష్, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టు మినహాయించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మెగా డీఎస్సీ నుంచి ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి, గిరిజనులకు వంద శాతం ఉపాధి కల్పించాలని ఏపీ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.రామస్వామి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ తెలుగులో భాగంగా పార్వతీపురం స్థానిక ఆర్టిసి కాంప్లెక్స్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ ఏ.శ్యాంప్రసాదుకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ టీచర్ పోస్టులు విడుదల చేసి పరీక్షలు కూడా నిర్వహించారని కానీ చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల సభలో అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 3 తరహా సమాంతర చట్టాన్ని తీసుకొచ్చి నూటికి నూరు శాతం ఉద్యోగాలు ఏజెన్సీ నిరుద్యోగులు కల్పిస్తామని హామీ ఇచ్చారని, నేడు దానిని పూర్తిగా విస్మరించారని తెలిపారు. వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి గంగునాయుడు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం గిరిజనులకు తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న గిరిజనుల ఆశయాన్ని, లక్ష్యాలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని, ఇది చాలా అన్యాయమని మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో గిరిజనులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కె.సీతారం, నాయకులు పి.రాము, టి.రాము, గౌరయ్య, వరాలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలుచేయాలి

నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర-బలిజిపేట : తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలమురళీకృష్ణ కి వినతి పత్రం అందించిన భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి చక్రధర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు పార్వతీపురం మన్యం జిల్లాలో 15వేల మంది. బలిజిపేట మండలంలో వెయ్యి మంది ఈ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఇసుక క్వారీలు ఆపేసి కార్మికులకు పనులు లేకుండా చేశారు భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలు అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 12 14 మెమో జారీ చేసింది పలి తంగా లక్షలాది మంది నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయిస్తామని హామీ ఇచ్చారు హామీ మేరకు కూటమి ప్రభుత్వానికి భవన నిర్మాణ కార్మికులు ఓట్లు వేసి గెలిపించారు 16 నెలలు అవుతున్న భవన్ నిర్మాణ కార్మికులు సమస్యలు పట్టించుకోలేదు కూటమి ప్రభుత్వం భావన నిర్మాణ కార్మికుల కు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించి పెండింగ్ క్లైములు పరిష్కారం చేసి 12 34 మెమో రద్దు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న భవన నిర్మాణ కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్లు రద్దు చేయాలి, వివిధ సందర్భంలో గత ప్రభుత్వాల అక్రమంగా తీసుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను తక్షణమే తిరిగి చెల్లించాలి. మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలి పెన్షన్ సౌకర్యం కల్పించాలి అన్నారు కార్యక్రమంలో గౌరి నాయుడు, తవిటయ్య, చంటి, ఈశ్వరరావు, జయరావు, , శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా రవికుమార్

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేసిన "తెర్లి రవికుమార్ "పదోన్నతి పై గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల "ప్రిన్సిపాల్"గా సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించారు. పరిపాలనా దక్షుడైన రవికుమార్ ప్రిన్సిపాల్ గా జాయిన్ అవ్వడం పై పట్టణ ప్రముఖులు,కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుశ్శాలువ కప్పి, పూల బొకే అందించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. నాగేశ్వరరావు, పార్వతీపురం, చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు ఆకుల రాజు, ఎస్. రవణ పార్వతీపురం జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

దివంగత నేత రాజశేఖర్ రెడ్డి వర్ధంతి విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దేవీపట్నం : మండల కేంద్రమైన ఇందుకూరుపేటలో మంగళవారం జరిగే వర్ధంతి కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొని వర్ధంతి కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎంపిపి కుంజం మురళీ ఓ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంనకు గౌరవ మాజీ శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంనకు దేవీపట్నం మండలం ఎంపీపీ జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు దేవీపట్నం మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అందరు విధిగా హాజరు కావలసినదిగా కోరుకుంటున్నారు.

చింతపల్లి : మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు తరలిరావాలని వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని చింతపల్లి పాత బస్టాండ్ కూడలిలో ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి మంగళవారం ఉదయం 9 గంటలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు, ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకునేందుకు, ఆయన పేరు మీద సేవా కార్యక్రమాలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు వైకాపా ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల విభాగాల్లో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, వైయస్ఆర్ అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

గ్రామస్తుల సహకారంతో ఉపాధ్యాయ నియామకం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని గరుగుబిల్లి మండల పరిధిలోగల సన్యాసిరాజు పేట, రాయందొరవలస గ్రామాలకు చెందిన ఎస్ఆర్ పేట ప్రభుత్వ పాఠశాలలో హిందీ సబ్జెక్టును బోధించుటకు ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఆ పాఠశాలలో ఆరు,ఏడు,ఎనిమిది తరగతులకు చెందిన విద్యార్థులకు హిందీ సబ్జెక్టు నేర్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ కళ్యాంపూడి హరికృష్ణ ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ ఆర్ పేట గ్రామానికి చెంది, పార్వతిపురం పట్టణంలో నివాసముంటున్న ధన్వంతరి ఆసుపత్రి యజమాని మరడాన.తిరుపతిరావు ఆరు నెలల కాలానికి వాలంటీర్ గా టీచర్ ను నెలకు మూడు వేల రూపాయలు చొప్పున ఆరు నెలలకు 18 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు రావడంతో ఈ విషయాన్ని గమనించిన ఆ గ్రామ ప్రజలు మా పిల్లల భవిష్యత్తు కోసం మా వంతు ఆర్థిక సహాయం చేస్తామని ముందుకు వచ్చి 20వేల రూపాయలు నగదును సేకరించి కందికుప్ప స్వర్ణ అనే హిందీ ఉపాధ్యాయురాలను నియమించుకున్నారు.ఈ గ్రామ ప్రజలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని పలు గ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేషనల్ స్పోర్ట్స్ దే నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : కేంద్ర ప్రభుత్వం మరియు చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ విజయవాడ వారి ఆదేశాల మేరకు పార్వతీపురం పోస్టల్ డివిజన్‌లో ఆగస్టు 29 నుండి 31 వరకు మూడు రోజులు పాటు నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమాలను పోస్టల్ సూపరెంటెండెంట్ రెడ్డి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పోస్టల్ సిబ్బంది అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. పలు ఇండోర్ గేమ్స్ చెస్, షటిల్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా సిబ్బందిచే సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కొడలు శరీరక ధృడత్వానికి మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి కావున అందరూ ప్రతిరోజు క్రీడలు, సైక్లింగ్ చేయాలని పోస్టల్ సూపరెంటెండెంట్ బాబూరావు కోరారు.

జీ.కే వీధి ఎంపీడీవోగా ఇమ్మానుయేల్ బాధ్యతలు

విశాలాంధ్ర-జీకే వీధి : మండల ప్రజా పరిషత్ ఎంపీడీవోగా ఉమామహేశ్వరరావు పదవి కాలం ముగియడంతో విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు గూడెం కొత్త వీధి మండల ఎంపీడీవో గా ఇమ్మానుయేల్ సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.జీ.కే వీధి ఎంపీడీవో వై ఉమామహేశ్వరరావు ఆదివారం సాయంత్రం తన రిటైర్మెంట్ తో మండల పరిషత్ ఏవో గా పని చేస్తున్న ఇమ్మానుయేల్ ను మండల ఎంపీడీవో గా పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ఎంపీడీవో గా ఇమ్మానుయేల్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ బోయని కుమారి,వైసిపి మండల ఉపాధ్యక్షులు వంతల అరుణకుమార్,సర్పంచులు కాకూరి బొజ్జాబు,కొర్ర సుభద్ర, యూత్ అధ్యక్షులు కొర్ర బాబి తమ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాల్వతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం లోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులు

ముఖ్యమంత్రి చంద్రబాబు, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి, ఆదేశాల మేరకు సోమవారం తోటపల్లిలో సీనియర్ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు దుద్దుకూరి సతీష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎటపాక క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు రాగానే 4000 రూపాయలు పెన్షన్ ను ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారులకు అందజేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుదని, రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం విధానమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారారు గంగాధర్ ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి పూరేటి వెంకటేశ్వరరావు ,త్రిపురవెంట వీడు గ్రామ కార్యదర్శి కుచ్చలపాటి కొండయ్య ,బూత్ కన్వీనర్లు నలజాల శ్రీనివాసరావు మరియు దుద్దుకూరి నగేష్ ,రావి విజయ్ మోహన్ రావు, నలజాల ప్రసాద్ ,ఎస్ఎంసి చైర్మన్ ప్రశాంత్ ,గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజు దొర,అగ్రికల్చర్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచండి

రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరరావు

విశాలాంధ్ర-బెలగాం : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు పెంచాలని రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్. దామోదరరావు పిలుపునిచ్చారు. సోమవారం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో పార్వతీపురం ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో జరిగిన 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లి పేరు మీద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం తల్లికి మనమిచ్చే ప్రేమ, గౌరవమని ఆయన అన్నారు. పెరిగిన చెట్టు తల్లిలాగా ప్రతిఫలంగా ఆశించకుండా మనకు జీవితానిస్తుందని పేర్కొన్నారు. యువత ఇప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలని సూచించారు. చెట్లు లేకపోవడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. మొక్కలు పెంచి ప్రాణదాతలు కావాలని జడ్జి కోరారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలను నాటి, విద్యార్థిని విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. వారికి అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ టి. జోగారావు, వెంకట్రావు, ఎం.కృష్ణారావు, ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనంతరావు, పాండ్రంకి సంతోష్ కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే భరోసా : ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గిరిజన ప్రజల ఆకాంక్షల నెరవేరితయే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర అన్నారు. అరమపంచాయతీ పరిడి గ్రామంలో ఆ పార్టీ శ్రేణులతో ఇంటింటికెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు ఎన్టీఆర్ భరోసా పింఛను వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులకు ఆసరగా నిలుస్తోందన్నారు. దీనికి ముందుగా ఆ గ్రామంలో ఓ వృద్ధురాలికి పింఛన్తోతో ఎవరిపై ఆధారపడకుండా జీవనం సాగిస్తున్నానని ఆయన ముందుకు ఆనందం వ్యక్తం చేస్తూ చంద్రబాబుకు రుణపడి ఉండి ఆశీర్వాదకరంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంలో గిరిజన ప్రజానికం భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి రవి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య, నాయకులు భాస్కరరావు, గంగాధర్, బీమరాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలి

అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విని, తక్షణ పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవరెడ్డి ఆదేశించారు. సోమవారం కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు.కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ సిఐ ఆదాం, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తహీనతను నివారించే దిశగా చర్యలు చేపట్టాలి

జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్

విశాలాంధ్ర-గరుగుబిల్లి : రక్తహీనతను నివారించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.ఎల్ రఘు కుమార్ అన్నారు. ఉల్లిభద్ర గ్రామంలో జరుగుతున్న 104 వైద్య శిబిరంని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య సేవలు వినియోగించుకుంటున్న వారి వివరాలు రికార్డులో పరిశీలించి వారి ఆరోగ్య సమస్యలు,అందజేసిన చికిత్సను అడిగి తెలుసుకున్నారు. రోగుల తెలిపే ఆరోగ్య సమస్యలను రికార్డులో స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా గుర్తించిన దీర్ఘకాలిక రోగులను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఎక్కువగా రక్తహీనత పై దృష్టి సారించాలని గర్భిణీలకు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా గుర్తించిన వారికి నిర్దేశించిన చికిత్స అందజేస్తూ రక్తశాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేయాలని డాక్టర్ రఘు కుమార్ స్పష్టం చేశారు. అదేవిధంగా అవసరమైనవారికి సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. హిమోగ్లోబిన్ శాతం తరచుగా తక్కువగా ఉంటున్న వారిపై దృష్టి పెట్టాలని సికిల్ సెల్ టెస్ట్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. 104 వాహనంలో మందులు,వైద్య పరికరాలు తనిఖీ చేసి వారు అందిస్తున్న సేవలు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుబ్బలక్ష్మి 104 సిబ్బంది దుర్గాప్రసాద్, శంకరరావు, ఆశా కార్యకర్తలు భవాని, గౌరీ ఉన్నారు.

పెన్షన్ల పై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దు

జీకే వీధి కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మొట్టడం నూకరాజు

విశాలాంధ్ర-జీకే వీధి : సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మొట్టడం నూకరాజు, పంచాయతీ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు సంకాడ పంచాయతీ పరిధి గ్రామంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, గత జగన్ పాలనలో వైసీపీ నాయకులు అవినీతికి పాల్పడి అర్హులైన వారిని తొలగించి అనర్హులైన వారికి పెన్షన్లు ఇచ్చారని అటువంటి వారిని గుర్తించి వాటిని తొలగించి అర్హులైన కొత్తవారికి పెన్షన్ మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

చింతపల్లిలో సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం
సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినీత



విశాలాంధ్ర-చింతపల్లి : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తోనే వ్యాధులు దూరమవుతాయని సిఆర్పిఎఫ్ బీ /234 పటాలానికి చెందిన అసిస్టెంట్ కమాండెంట్ డి వినీత అన్నారు. మండల కేంద్రమైన చింతపల్లిలో ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె సూచనలతో సి ఆర్ పి ఎఫ్ పోలీసులు సోమవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మెయిన్ రోడ్ నుండి సంత మార్కెట్ వరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంపులు ఘాట్ రోడ్డులో అదుపు తప్పిన లారీ

విశాలాంధ్ర-జికే వీధి : కేడీపేట నుంచి చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో మండలంలోని రంపుల ఘాట్ రోడ్ లోని చిన్న కట్రగడ్డ సమీపంలో మలుపు వద్ద సోమవారం ఉదయం రోడ్డు లో అదుపు తప్పి లారీ ప్రమాదం జరిగింది. హైవే నిర్మాణం పనులకి సంబంధించిన మెటీరియల్ తీసుకు వస్తున్న లారీఅదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొదల్లోకి దూసుకు వెళ్ళింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడం తో స్వల్ప గాయంతో బయటపడ్డాడు గత రెండు వారాలలో ఆ ప్రాంతంలో వరుసగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఇది నాలుగో ప్రమాదం అని స్థానికులు తెలిపారు.

చెడు వ్యసనాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-జి కె వీధి : మండలంలోని రింతాడ ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ హైవే పై యువతి యువకులు గంజాయి,మద్యపానం, ధూమపానం అనేక చెడు వ్యసనాలకు యువత బానిస కాకూడదని అవగాహన ర్యాలీని నిర్వహించారు.నేటి సమాజంలో యువతీ యువకులు డ్రగ్స్ పై ఆసక్తి చూపుతున్నారని అలా బానిస అయితే కుటుంబాలతో పాటు జీవితం నాశనం అవుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ గంగ భవాని,సన్యాసిరావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జమల్ భాషకు ఉద్యోగ పదవీ విరమణ

విశాలాంధ్ర-పాడేరు : కడప జోనల్ మలేరియా అధికారిగా పదోన్నతి పై వెళ్లిన పూర్వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి జమల్ భాషకు ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం కడపలో జోనల్ పరిధి మరియు జిల్లాల వైద్య అధికారులు నిర్వహించినట్లు పాడేరు అదరపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి ఎన్ ప్రతాప్, జిల్లా డి పి ఏం ఓ డాక్టర్ ఎం కిషోర్ విలేకరులకు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సి జమ్మల బాషా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఆదివాసి రోగులకు అందించిన సేపలపై ప్రసంగించారు.డాక్టర్ జమల్ భాష పదవి విరమణ కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి ఎన్ ప్రతాప్ జిల్లా డి పి ఏం ఓ డాక్టర్ ఎం కిషోర్ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సిబ్బంది,జిల్లా మలేరియా అధికారి కార్యాలయం సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు.

ఘనంగా ఎన్‌టి ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : అల్లూరి జిల్లా మారేడుమిల్లి మండల కేంద్రంలో చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మండల అధ్యక్షుడు గురుకు శేషు కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇంటింటికి పెన్షన్ పంపిణి చేయటం జరిగింది. పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులు ఆనందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మారేడుమిల్లి మండల అధ్యక్షులు గురుకు శేష్ కుమార్,స్టేట్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాన్, మండల ఉపాధ్యక్షులు కర్రీ సన్యాసి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ పాము రాంబాబు, కత్తుల రత్నారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్,గ్రాపు కమిటీ సెక్రటరీ ముర్ల పపన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిల్లి గ్రహం, మాజీ మండల అధ్యక్షులు బిశెట్టి అప్పాజీ, సీనియర్ నాయకులు పథకం శెట్టిరాము, సచివాలయ సిబ్బంది సంజీవ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

- ఏపిఆర్ జూనియర్ కళాశాలలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం

- ఈగల్ టీం ఇన్స్పెక్టర్ నాగార్జున

- కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం

విశాలాంధ్ర-చింతపల్లి : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఈగల్ టీం ఇన్స్పెక్టర్ డి నాగార్జున అన్నారు. ఈ మేరకు ఐజిపి ఆకే రవికృష్ణ, ఈగల్ ఎస్ పి. కే నగేష్ బాబు ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా చింతపల్లి ఏ పి.టి. డబ్ల్యు. గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు" డ్రగ్స్ వద్దు బ్రో " అనే కార్యక్రమం పై, కళాశాల ప్రధాన చార్యుడు కె రామేశ్వరంతో కలసి సోమవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థు లు మత్తు పదార్థాలు (డ్రగ్స్) గంజాయి వంటి వాటికి యువత/విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు తీసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ క్రమంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి పండించినా, రవాణా చేసినా, కలిగి ఉన్న వారికి సహకరించినా, ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని, ఈ మేరకు వాటికి దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు, బంధువులకు పై విషయాలను తెలియపరచాలని ఆయన కోరారు. అదే విధంగా గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారం ఉన్నా 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఎన్ డి పి ఎస్, కేసులలో చిక్కుకున్న వారి జీవితాలు ఏ విధంగా నాశనం కానున్నాయో? విద్యార్థులకు ఆయన వివరించారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని , "డ్రగ్స్ పద్దు బ్రో " అనే నినాదంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఈగల్ టీం సభ్యులు, జూనియర్ కళాశాల బోధన సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

పిఆర్ఓ రాములు సేవలు ఆదర్శనీయం

- ఐటీడీఏలో పి ఆర్ ఓ రాముల కు సత్కారం

- ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఐటీడీఏ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా పదవీ విరమణ చేసిన పి. రాములు సేవలు ఆదర్శనీయమని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో రాములు సతీ సమేతంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూఐటిడిఏ పరిధిలో సుదీర్ఘకాలం సేవలు అందించారని అన్నారు. 2012 నుండి 2016 వరకు ఐటీడీఏలో డీఎస్ఓగా విధులు నిర్వహించారని చెప్పారు. అంకితభావం తో పనిచేసి అనేక సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులను స్వీకరించారని చెప్పారు. ఐటిడిఏ పరిపాలన అధికారి ఎం. హేమలత మాట్లాడుతూ సమాచార శాఖలో ఉద్యోగమైన ఐటీడీఏలో మమేకమై సేవలందించారని అన్నారు. ఐటిడిఏ ఉద్యోగులు శాలువాలు కప్పి సత్కరించారు. రాములు సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాలు అధికారి కేబిఎం సింగ్, ఐటిడిఏ మేనేజర్ పరంజ్యోతి, సమాచార శాఖ జూనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, ఐటిడిఏ ఉద్యోగులు పరదేశి నాయుడు, పాత్రుడు, దుర్గారావు, మాధవి ఆర్.వో ఎఫ్.ఆర్ ఈశ్వరరావు, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్మా చిక్కుల్లు పంపిణీలో అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు పాటించాలి

కంకిపాటి గిరిప్రసాద్

విశాలాంధ్ర-జీకే.వీధి : జీకే మండలం లో రాజ్మా చిక్కుల్లు పంపిణీ విషయం లో అధికారులు ప్రోటోకాల్ పాటించాలని మండల వైసిపి నాయకులు కంకిపాటి గిరిప్రసాద్ డిమాండ్ చేశారు. కూటమి నాయకులు పార్టీ సమక్షంలో పంపిణీ చేయాలని చెప్పాడం సరైన విధానం కాదన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మా వైసీపీ పార్టీ క్యాడర్ బలంగా వుంది, తమ పార్టీ కార్యకర్తలు కూడా వివిధ స్థాయిలో వున్నారని, ఈ విషయం కూటమి నాయకులు గ్రహించాలని వారు కోరారు. పంపిణీ సమయంలో అధికారులు ఖచ్చితంగా ప్రోటోకాల్ పాటించాల్సిందే, భారత రాజ్యాంగం ప్రకారం ప్రజా స్వామ్య బద్దంగా ప్రజలు చేత ఎన్నికైన వార్డ్ మెంబెర్స్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీ, ఎమ్మెల్యేల ద్వారా పంపిణీ జరగాలని,అలా జరగని పక్షంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయాల్సి ఉంటుందని జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు కంకిపాటి నారాయణ అన్నారు.

వినాయక నిమజ్జనాల్లో అశ్లీల నృత్యాలు, డి.జేల నిషేధం

నిర్వాహకులకు నోటీసులు జారీ : ఎస్ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి : వినాయక విగ్రహాల నిమజ్జనాల్లో అశ్లీల నృత్యాలు, డీజే సౌండ్లకు అనుమతులు లేవని, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక విగ్రహాల మండపాల నిర్వాహకులకు వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే సమయంలో డి. జె. శబ్దాలకు (డి జె సౌండ్స్) అశ్లీల నృత్యాలకు ఎటువంటి అనుమతులు లేవని మండపాల నిర్వాహకులకు నోటీసుల ద్వారా తెలియజేశారు. ఈ మేరకు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు, ఈ విషయాలను గమనించాలని ఆ నోటీసు లలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఎవరైనా పోలీస్ శాఖ నిబంధనలను ఉల్లంఘించిన ఎడల, సంబంధిత నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

మాతా శిశు మరణాల నివారణపై దృష్టి సారించాలి

- పౌష్టిక ఆహారాన్ని అందించాలి

- జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : మాతా శిశు మరణాల నివారణ పై దృష్టి సారించాలి, పౌష్టిక ఆహారాన్ని అందించాలి, నాణ్యత కలిగిన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో సరఫరా చెయ్యాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ వారి అధ్యక్షతన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఎ) పాడేరు ప్రాజెక్ట్ అధికారి వారి చాంబర్లో జరిగిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖా జిల్లా ఎస్.ఎన్.పి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీలకు అందజేస్తున్న ఆహార నిల్వలపై ఆరా తీశారు. పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అంగన్వాడి కేంద్రములకు సరఫరా అవుతుంది లేనిది అనే విషయం పైన జాయింట్ కలెక్టర్ సమీక్షించి, అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా సరఫరా చేసే వస్తువుల నాణ్యత పాటించాలని, సకాలంలో సరఫరా చెయ్యాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మాతృమరణాలు మరియు శిశు మరణాలు నివారణ పై తగుచర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమశాఖ అధికారులను సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మన్యం కవి నూనె రమేష్‌కు తెలుగు తేజం పురస్కారం

విశాలాంధ్ర. వి. ఆర్. పురం : శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక క్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో.శ్రీశ్రీ కళావేదిక ఆగస్టు 31-2025 ఆదివారం- కొత్త రఘురామయ్య కాలేజీ ఆడిటోరియం- నరసరావుపేట- పల్నాడు జిల్లాలో వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. దేశంలోని నలు మూలాలనుండి తెలుగు కవులు హాజరయ్యారు. హాజరైన కవులలో తెలుగు భాష తెలుగు సాహిత్య పరిరక్షణకు పాటుపడుతున్న కొందరిని తెలుగు తేజం పురస్కారంతో సత్కరించారు. మన్యం కవి నూనే రమేష్ చేస్తున్న సాహితీ సేవకు గాను స్తానిక శాసన సభ్యులు చెదలవాడ అజయ్ బాబు రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు శ్రీ శ్రీ కళావేదికా అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ తెలుగు తేజం పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జి ఈశ్వరి భూషణం టి పార్థసారధి గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నూనే రమేష్ కి పురస్కారం దక్కటంపట్ల రమేష్ తల్లిదండ్రులు నూనే అజరయ్య శాంతి దంపతులు అనందం వ్యక్తం చేశారు. మండల నాయకులు నూనే రమేష్ ను అభినందించారు. మరిన్ని పురస్కారాలు పొందాలని అభిలషించారు.

పిజిఆర్ఎస్ నిర్వహణ పై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి

పి4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : పిజిఆర్ఎస్ పూర్తి స్థాయి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి, పి4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి, పి4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. కలెక్టర్ అందరూ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, వివిధ శాఖ జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లతో పిజిఆర్ఎస్, పి4, ఇపిటిఎస్ అప్లోడింగ్ నిర్వహణ పై సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి. నేటికీ నమోదైన పిజిఆర్ఎస్, పి4, ఇపిటిఎస్ అప్లోడింగ్ వివరాలపై మండలాల వారీగా ఆరాతీశారు. ప్రతి ఒక్క అర్జీదారునితో గ్రీవెన్స్ ని పరిష్కరించే అధికారి మాట్లాడాలి. అర్జీదారిని సమస్య పరిష్కారం కాకపోయినా, అర్జీదారుడు సమస్య పరిష్కారంలో సంతృప్తి చెందకపోయినా సమస్య కొత్తదిగానే రీ ఓపెన్ జరుగుతుండి. కనుక అత్యంత ప్రాధాన్యత తో సమస్యలు పరిష్కరించాలని అందరూ జిల్లా అధికారులకు, మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్ లకు, ఎంపిడిఓ లకు, తహసీల్దార్ లకు ఆదేశించారు. పిజిఆర్ఎస్ నిర్వహణ అమలుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తూ పూర్తి స్థాయిలో పరిశీలించి, ధరఖాస్తూ దారులతో మాట్లాడి వారు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ లు, ఎంపిడిఓలు పూర్తి భాధ్యతవహించి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలన్నారు. వర్క్ షాప్లు నిర్వహించి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు కావలసిన చర్యలు చేపట్టాలన్నారు.